# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారం, మార్చి 21, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 30

**MONDAY, THE 21st MARCH, 2011**

**13 L.A. VII SESSION, VOL—IV No. - 4**

***30 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవై రెండవ రోజు)**

**సోమవారం, మార్చి 21, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యమ్రం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం – 1)
4. ప్రభుత్వ బిల్లు
   2011, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుపుస్తకాల (సవరణ) బిల్లు
   (ప్రతిపాదించబడినది)
5. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
6. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)


---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, మార్చి 21, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER : I am in receipt of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to discuss the fast taken by Sri B.V.Raghavulu garu and the situation alleged to have arisen thereafter is disallowed.

2. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the hardships being faced by the Police and Home Guards due to increased working hours and lack of minimum facilities is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to take immediate steps to solve the problems of SCs and STs is disallowed.

We shall now move into Question Hour. Question No. 3608 has been postponed at the request of the Member.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు "భూసేకరణ కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జె. ఎల్.సి వేయాలి" అనే ప్లకార్డులను సభలో ప్రదర్శించసాగారు)

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, దళితులు, గిరిజనులు సంతోషపడతారు. రెండు కోట్ల పది లక్షల మంది ఉన్నారు. వాళ్లు అడిగేవి గొంతెమ్మ కోర్కెలు కావు. న్యాయమైన కోర్కెలు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : వెల్ఫేర్ డిమాండ్స్‌పై మీరు మాట్లాడండి. ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. అవకాశాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ జె. రంగారెడ్డి : వాళ్లను అరెస్ట్ చేశారు.

MR. DEPUTY SPEAKER: That I have already disallowed.

శ్రీ జె. రంగారెడ్డి : చాలా అన్యాయం చేస్తున్నారు.

MR. DEPUTY SPEAKER: Government has the responsibility. But, you cannot. మీరు వెల్ఫేర్ డిమాండ్స్ పైన మాట్లాడండి. ఎస్.సి, ఎస్.టి, బలహీన వర్గాలకు చెందిన సమస్యల గురించి మీరు మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

We will leave it at that. You can have an opportunity about it later. We will leave it at that.

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir,

MR. DEPUTY SPEAKER: Ashok Gajapathi Raju garu, you are very much aware of the Rules Sir.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: Ashok Gajapathi Raju garu, you are well aware of the rules.

( ఈ సందర్భంగా శ్రీ జె. రంగారెడ్డి పోడియం వద్దకు రావడానికి ప్రయత్నించారు)

రంగారెడ్డి గారు మీరు ఉండండి. I will ask someone from the Government to respond. You please bear with me. Please take your seat. Chief Whip garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క. (మధిర ఎస్.సి.): అడ్జర్న్‌మెంట్ మోషన్స్ విధానం పైన మనం ఈ సభలో చర్చించుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ప్రతిరోజూ ఈ ప్రశ్నోత్తరాల సమయంలో ఏదో ఒక అంశాన్ని తీసుకొచ్చి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అని చెప్పి సభను స్టాల్ చేసే ప్రక్రియను ప్రధాన ప్రతిపక్షం గత కొన్ని రోజులుగా చేస్తోంది.

MR. DEPUTY SPEAKER: Specifically on what is mentioned by Julakanti Ranga Reddy garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :దీని ద్వారా రాష్ట్ర ప్రజల డబ్బులతో జరుగుతున్న శాసన సభను దుర్వినియోగం చేస్తున్న వారమవుతున్నాము.

MR. DEPUTY SPEAKER: Specifically on what is mentioned by Julakanti Ranga Reddy garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: రంగారెడ్డి గారి విషయం కూడా నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. రంగారెడ్డి గారు చెప్పే అంశం ఏదైతే ఉందో ..........

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి " జె. ఎల్.సి వేయాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: Every day you are disturbing the House. No. Please do not make it as a habit. No. This is not proper. It is not proper. This is not proper. Do

not make it a habit. Please, don't make it a habit. Chief Whip garu, specifically on Julakanti Ranga Reddy gari issue.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : రంగారెడ్డి గారి అంశం గురించి చెబుతున్నాను. నోడల్ ఏజెన్సీ గురించి కాని ......

(అంతరాయం)

మీరు వింటే కదా !

MR. DEPUTY SPEAKER: You should not raise it like that.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ఈ వర్గాలకు నిధులను కేటాయించి అమలు చేయాలనే ఆలోచనతో ఉంది. అందుకోసం ఈ సభలో చర్చించడం జరిగింది. అపెక్స్ కమిటీ వేయడం జరిగింది. అపెక్స్ కమిటీ వేయడమే కాకుండా ఈ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి వాళ్లకు కేటాయించిన నిధులను వాళ్లకే ఖర్చు చేసే విధంగా సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారిని కన్వీనర్‌గా పెట్టడం జరిగింది. ఈ మధ్యనే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ నిధులను వారికి ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఏదో రకంగా చేస్తామనే విషయాన్ని తెలుసుకొని, ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ముందు వీళ్లు ఇటువంటి కార్యక్రమం తీసుకొని మా ద్వారానే, మా పోరాటాల ఫలితంగానే ఈ వర్గాలకు నిధులు వచ్చాయి అని చెప్పుకోవడం కోసం చేసే కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదు. మా ప్రభుత్వం నిత్యం ఈ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, ఎస్.సి, ఎస్.టి వర్గాల కోసం పెద్దఎత్తున నిధులను కేటాయించి ఇళ్లు ఇవ్వడమే కాదు, వాళ్లు చదువుకోడానికి ఫీజులే కాదు రకరకాలైన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. సి.పి.ఐ(యం) పార్టీకి చెందిన నాయకులు దీని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకొచ్చారు. ఈ అంశం మీద కూడా మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది చర్చించడానికి. ఈ బడ్జెట్ సమావేశల సందర్భంగా సాంఘిక, గిరిజన, బి.సి, మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన డిమాండ్స్ మీద సభలో చర్చ జరుగుతుంది. ఆ డిమాండ్స్ పైన రంగారెడ్డి గారు చర్చిస్తే ఆ వర్గాలకు మేలు చేసిన వారమవుతాము, సభను నడిపించిన వారమవుతాము. దయచేసి మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెల్ఫేర్ డిమాండ్స్ చర్చలో పాల్గొనవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

**ఉ.9.10**

(At this stage, the Hon'ble Members of the TDP continued raising slogans near the Podium.)

MR. DEPUTY SPEAKER: Please go back. రంగా రెడ్డి గారూ మాట్లాడండి....... I want to give him an opportunity. Yes. Julakanti Ranga Reddy garu. (Looking at the TDP Hon'ble Members standing near his Podium) Please come to this side. Ranga Reddy garu మాట్లాడండి......

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్ర జనాభాలో దళితులు, గిరిజనులు మొత్తం రెండు కోట్ల పది లక్షల మంది ఉన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 63 సంవత్సరాలు పూర్తయిపోయినా దళితులు,

గిరిజనులు నికృష్టమైన జీవితాలు గడుపుతున్నారు. వారికి మంచినీరు, రోడ్లు, మరుగుదొడ్లు లాంటి కనీస సౌకర్యాలు లేవు.

MR. DEPUTY SPEAKER: You cannot go into the subject Ranga Reddy garu. What is the demand you make it. Please do not deviate. Please do not go into the subject.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి: సార్ చీఫ్ విప్ గారు ఇప్పుడే కొన్ని విషయాలు మాట్లాడారు. మాకు కనీసం రెండు నిమిషాలైనా మాట్లాడటానికి అవకాశమివ్వరా? రెండు మాసాల నుండి దళితులు, గిరిజనుల సంఘాల వారు బడ్జెట్‌లో మాకు జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేయాలని, వాటిపై నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసి సబ్ ప్లాన్ ద్వారా ఖర్చు చేయాలని, ఆ విధంగా చేయకపోవటం వల్ల మాకు అన్యాయం జరుగుతున్నదని రెండు మాసాల నుండి పెద్ద యెత్తున ఉద్యమాలు చేస్తున్నారు. ఆయా సంఘాలకు మద్దతుగా మా రాఘవులు గారు, బాబూరావు గారు, నాగయ్య గారు, వీరయ్య గారు నిరాహార దీక్షకు కూర్చున్న సందర్భంలో వారిని అరెస్ట్ చేయటం జరిగింది. వారి ఆరోగ్యాలు క్షీణించాయి. గత 15/20 రోజుల నుంచి మేం వారి సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి, మినిస్టర్స్ అందరికి కూడా తెలియజేయటం జరిగింది. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేదు. రేపు వాళ్ల ర్యాలీ కూడా ఉన్నది. నిరాహార దీక్షలో ఉన్న వారి ఆరోగ్యాలు కూడా క్షీణించాయి. ఇంతకంటే ముఖ్యమైన సమస్య ఉండదు. వారి సమస్యల పైన చర్చించటానికి తమరు అనుమతించాలి. ప్రభుత్వం కూడా వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ముందుకొచ్చి ఒక నిర్ణయం తీసుకొని ప్రకటిస్తే రెండు కోట్ల పది లక్షల మంది దళితులు, గిరిజనులు సంతోషిస్తారు. (చీఫ్ విప్‌నుద్దేశించి ) ఆయన కూడా దళిత నాయకులు కాబట్టి ఈ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వాన్ని ఒప్పించటానికి కృషి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, వారు నన్ను దళిత నాయకులు అన్న దానిపై వివరణ ఇవ్వటానికి నాకు ఆపర్చ్యునిటీ ఇవ్వాలని కోరుతున్నాను......

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, one submission.

MR. DEPUTY SPEAKER: Please go back. Ashok Gajapathi Raju garu, I will give you opportunity. Please call back your Members. Let them go back.

(At this juncture, the Hon'ble Members of the TDP went back to their seats.)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, my submission is this. రాజ్యాంగం ప్రకారం కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి ప్రభుత్వానికి ఉంటుంది. రాష్ట్రంలో నిలువు దోపిడీ జరుగుతూ ఉంటే ప్రతిపక్షంగా మా ధర్మాన్ని, బాధ్యతను విడిచిపెట్టలేము. మేము కొన్ని రోజుల నుండి ఈ అంశంపై జాయింట్ లెజిస్లేటర్స్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. In the interest of the democracy it must be done because ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాల్గొన్నట్లు ఇంత నిలువు దోపిడీకి ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రంలో కూడా పాల్గొన లేదు. They are accountable to this House. అందుకోసమే జాయింట్ లెజిస్లేటర్స్ కమిటీని వేయక తప్పదు. ఎందుకంటే తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులు అవక తప్పదు. మా డిమాండ్ మూడు నాలుగు రోజుల నుండి నడుస్తున్నది. తమకు తెలియనిది కాదు. వారికి తెలియనిది కాదు.

MR. DEPUTY SPEAKER: Okay.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, please hear me. దానిపైన The House is responsible. The majority party here comes into power. They are accountable to this House. మనం రాజ్యాంగం పై ప్రమాణం చేసి వచ్చిన వారము. దేశంలో కాని రాష్ట్రంలో కాని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏది జరిగినా దానిపై చర్య తీసుకోమని కోరే హక్కు ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. **We will not be accountable to the House** కాబట్టి ఈ విషయంలో కచ్చితంగా జెఎల్‌సి వేయాల్సిందే.

MR. DEPUTY SPEAKER: Ashok Gajapathi Raju garu, you are well aware of the rules. We do not have a rule to allow Joint Legislators Committee.

(పార్లమెంటులో వేశారు సార్ అని తెలుగుదేశం పక్ష సభ్యుల నుంచి వినిపించింది )

It is a part of the rules and procedures of the Parliament. It is not like that. Sambasiva Rao garu మాట్లాడండి.........

(తెలుగుదేశం పక్ష సభ్యులు జెఎల్‌సి వేయాలి అని నినాదాలు చేశారు)

నేను సాంబశివ రావు గారిని మాట్లాడమన్నాను. ఆయనను మాట్లాడనివ్వండి.......

శ్రీ కె. సాంబ శివ రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, బహుశా మన ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ చరిత్రలో ఇటువంటి విపత్కరమైన, ఘోరమైన, అన్యాయపూరితమైన సమావేశాల నడవడికను ఇంతకుముందు ఎప్పుడు కూడా విన లేదు, కన లేదు.

MR. DEPUTY SPEAKER: I have given you an opportunity based on the adjournment motion given by your party. Please do not deviate from that.

SRI K. SAMBASIVA RAO: Yes, Sir, I am coming to that only. I am not deviating.

MR. DEPUTY SPEAKER: No. Sambasiva Rao garu, please listen to me first. I have given you an opportunity based on the adjournment motion given by your party. Regarding Mr. Raghavulu issue if you want to say something I will allow you.

SRI K. SAMBASIVA RAO: Both are interconnected. That is why చెప్పాల్సిన అవసరమున్నది.ఇప్పటి వరకు చాలా ప్రజా ధనం, విలువైన సమయం, ప్రజా స్వామ్య విలువలు అన్యాయమయ్యాయి. ఇప్పటికైనా సరే పార్లమెంటును ఉదాహరణగా తీసుకుందాము. Firstly, my point is, in order to run this House very smoothly please ask the Government to appoint JLC. Second one is regarding our adjournment motion రెండు నెలల నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని దళితులు, గిరిజనులకు సంబంధించిన అనేక సమస్యలపైన ఆయా సంఘాల వారు ఆందోళన చేస్తున్నారు. ఆ ఆందోళనకు సంబంధించి చెప్పాల్సి వస్తే మన జనాభాలో 24 శాతం మేరకు దళితులున్నారు. కాని వారి జనాభా ప్రాతినిధ్యం ప్రకారం కాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద 16.5 శాతం మాత్రమే కేటాయిస్తున్నారు. ఆ 16.5 శాతం కూడా రాజ్యాంగ పద్ధతులలో అనుకున్న ప్రకారం కేటాయింపులు జరగడం లేదు. అలాగే దళితులకు కేటాయించిన నిధులను వేరే ప్రయోజనాల కోసం డైవర్ట్ చేస్తున్నారు. దానిని మనం గతంలో కూడా చర్చించుకున్నాము. ఎయిర్‌పోర్టులు, లేకపోతే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఈ షేర్లను మళ్లిస్తున్నారు. దీని వల్ల దళితులకు చాలా అన్యాయం జరిగినట్లే. అందువల్ల మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే వాళ్లకు కేటాయిస్తున్న నిధులను జనాభా దామాషా ప్రకారం 24 శాతానికి పెంచటానికి

అవసరమైన తీర్మానాన్ని ఇక్కడ చేసి దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. వారికి కేటాయించిన నిధులను వాళ్లకే ఖర్చు చేయకుండా ఇతరత్రా డైవర్ట్ చేసిన సంబంధిత అధికారులు కాని, మంత్రి వర్యులు కాని దానికి నైతిక బాధ్యత వహించాలి. ఆ విధంగా చేసిన వారిని శిక్షార్హులను చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

SRI JULAKANTI RANGA REDDY: Sir,

MR.DEPUTY SPEAKER: Ranga Reddy garu, hear me. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి మీరు మెన్షన్ చేశారు కదా! I have given you opportunity. Let the Government respond.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట) : సార్,

MR. DEPUTY SPEAKER: Specifically on the adjournment motion given by you.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించే మెన్షన్ చేస్తాను సార్...... సార్, రాష్ట్రంలో ఈ రోజు పోలీసు డిపార్ట్‌మెంటులో పని చేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగస్తులు అంటే కాన్‌స్టేబుల్స్, హోమ్ గార్డ్స్, రిజర్వ్ పోలీసు మొదలైన వారు మన రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యమాల కారణంగా, పండుగల కారణంగా సెలవు అన్నదే లేకుండా అన్ని రోజుల్లోనూ పని చేయడం వల్ల వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మనం శాసన సభలో పని చేస్తున్న మార్షల్స్ విషయంలో కూడా చూస్తున్నాము. కాబట్టి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. హోమ్‌గార్డ్స్‌కైతే ఇఎస్‌ఐ, పియఫ్ వంటివి కూడా లేకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేవలం రోజుకు రు. 130 చొప్పున చెల్లిస్తున్నారు. వాళ్లకు ఆదివారం రోజు కూడా సెలవు ఉండని కారణంగా వాళ్లు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మిగతా వారికైనా సమ్మె చేసే అవకాశముంటుంది. కాని వాళ్లకు సమ్మె చేయడానికి కూడా లేదు. కాబట్టి వారి సంక్షేమం గురించి ఈ శాసన సభ ద్వారా మనమే స్వచ్ఛందంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాబట్టి ప్రభుత్వాన్ని దానిపై స్పందించాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: You have made your point. Minister for Legislative Affairs.

SRI D. SRIDHAR BABU (Minister for Legislative Affairs): First of all ..

(Interruptions)

MR. DEPUTY SPEAKER: Regarding your demand let the Government respond.

SRI D. SRIDHAR BABDU: Sir, first of all …

(Interruptions)

MR.DEPUTY SPEAKR: Ashok Gajapathi Ragu garu first you hear me. Let the Government respond.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I have a submission. My submission to the Chair is very simple. You have said that there was no provision at all for appointment of JLC. But, the collective responsibility mentioned in the Constitution has to be translated here. In this, there has been even advisory nature of the Committee reports drawing members from both the Houses. This has also happened after this

Government came into power on 4.12.2008 ie., after the Congress Party came into power. సంయుక్త సభా సంఘాలు అంటే ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ శాసన పరిషత్తుతో అడ్వైజరీ నేచర్ కలిగి ఉండి అడ్వైజ్ ఇస్తుంది. అది రాజ్యాంగానికి వ్యతిరేకం కాదు. రాష్ట్రంలో ఒక పక్కన నిలువు దోపిడీ జరుగుతూ ఉంటే జెఎల్‌సి వేయాలి. అది మన బాధ్యత. మన బాధ్యతను మనం సక్రమంగా డిస్చార్జ్ చేసి మన బాధ్యత ప్రజల పట్ల ఎంత ఉందన్నది రుజువు చేయాల్సిన సమయం ఇది.

ఉ.9.20

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కొందరు "భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జెఎల్‌సి వేయాలి" అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులతోనూ, సీపీఐ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ కె. సాంబశివరావు " ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, నోడల్ ఏజెన్సీల ద్వారా అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి" అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను చేతబూని తమ, తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు చేరుకోసాగారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు, అదేవిధంగా శ్రీ కె. సాంబశివరావు గారు ఎస్సీ, ఎస్టీ సమస్యలపై, నోడల్ ఏజెన్సీ ద్వారా నిధులు సరైన విధానంలో ఖర్చు చేయాలని వారిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద పట్టుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల నుండి చూస్తే, ఇందిరమ్మ పథకంలో మేం చేసే కార్యక్రమంలో భాగంగా ..

(అప్పటికే స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్న తెలుగుదేశం మరియు సీపీఐ పార్టీకి చెందిన సభ్యులచే సభకు అంతరాయం)

వినండి.. వినండి. అధ్యక్షా, ఒకసారి చెబుతున్నాము. ఈ రోజు నిధులు ఖర్చు చేసే విషయంలో ఎక్కడ కూడా ఏ ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా వుండకుండా వుండే ప్రయత్నం చేస్తోంది. వారికేమైనా సమస్యలుంటే నిజంగా ఎస్సీ, ఎస్టీల సమస్యలపైన మాట్లాడాలని వుంటే ఈ రోజు సంక్షేమ పద్దులపై డిస్కషన్ వుంది. అదే విధంగా ఈ విధమైన సభను ఎప్పుడూ చూడలేదని సాంబశివరావు గారు చెబుతున్నారు. సాంబశివరావు గారికి తెలిసే వుండాలి. మీరు సభ జరపాలని చేస్తున్న ప్రయత్నం వారు గమనించడం లేదు. అనేకమార్లు మీరు అప్పీలు చేస్తున్నారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు సభ సజావుగా నడవడానికి కోపరేట్ చేయడం లేదు. ఇవన్నీ ప్రత్యక్షంగా చూస్తున్నా, వారు ఈ విధంగా మాట్లాడటం సరికాదు. ట్రెజరీ బెంచెస్‌కు సంబంధించి కూడా ఈ రోజు క్వశ్చన్ అవర్ జరగాలనే ఉద్దేశంతో వున్నప్పటికీ, వారు మాట్లాడిన మాటలు సరికాదని చెబుతున్నాను.

జెఎల్‌సి గురించి సభ్యులు అశోక్ గజపతిరాజు గారు చెప్పారు. కాన్‌స్టిట్యూషన్‌లో ఏవైతే ప్రివిలేజెస్ వున్నాయో, ప్రొవిజన్స్ వున్నాయో వాటన్నింటినీ కాపాడటానికే మనమందరం వున్నాము. కాదని కాదు. We all had taken oath. ఎక్కడా కూడా ఓత్‌ని డీవియేట్ చేసి వెళ్లం. ఈ రోజు నేను పెద్దల్ని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తదుపరి డిస్కషన్‌కు అలౌ చేసిన తరువాత, ఇంకా కూడా జెఎల్‌సినే కావాలని పట్టుపట్టడం సరైన విధానమా అధ్యక్షా? ఈ రోజు మేము చెబుతున్నాము. డెమోక్రటిక్ ప్రాసెస్‌లో మేము

అకౌంటబిలిటీతో వున్నా, మీరు వాచ్ డాగ్‌లాగా పనిచేస్తున్నప్పటికీ, మేము చెబుతున్నాం అధ్యక్షా. డిస్కషన్ ద్వారా వారికున్న సందేహాలను నివృత్తి చేయడానికి ఆస్కారముంటుంది. దాని తరువాత కూడా ఇంకా శాటిస్ఫాక్షన్ లేకపోతే వారు చేసే డిమాండ్స్ వారు చేయొచ్చు. డెమోక్రటిక్ ప్రాసెస్‌కు వారు విలువనివ్వడం లేదు, అర్థం చేసుకోవడం లేదు.

They are holding the House ransom. Time and again they are doing this. From 17th of last month to till now, they are bent upon doing the same thing. Let them enlighten us as to why they are doing like this? The Government has already agreed to give a statement on this issue. After the discussion they have the provision to raise their demands again. But, this is totally unfair అధ్యక్షా. నేను వాళ్లను ఇప్పుడు కూడా అడుగుతున్నాను. Please try to cooperate with the Chair. Let the House proceedings run. You know our Hon'ble Minister is ready with the Statement.

(అప్పటికే స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు 'జెఎల్‌సి వేయాలి.. జెఎల్‌సి వేయాలి' అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: Yes, the Government is prepared to make a Statement and to allow discussion on the issue.

SRI D. SRIDHAR BABU: Yes Sir. If you kindly give us time, we are prepared to give a Statement.

(ఈ దశలో స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగుదేశం మరియు సీపీఐ పార్టీల సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింది)

డా. జె. గీతా రెడ్డి (భారీ పరిశ్రమల శాఖ మంత్రి) : అధ్యక్షా, మొన్న శుక్రవారం నాడు కూడా మేము హౌస్‌లో ఇక్కడ అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ రోజున, సోమవారం నాడు మేము తప్పకుండా స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పిన తరువాత.. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చలు జరుగుతాయి అధ్యక్షా. ఆ పద్ధతిలో మనం వెళ్లాలి గాని, అనవసరంగా ఇలాగ పట్టుపట్టి కూర్చోవడమనేది పద్ధతి కాదు. ఇదొక ప్రజాస్వామ్యం. This is the ultimate House, which represents the whole State. చర్చ అనేది తప్పకుండా జరగాలి. చర్చ జరగకుండా జెఎల్‌సి అనడానికి మాత్రం మేం ఒప్పుకునేది లేదు.

MR. DEPUTY SPEAKER: Government is very firm. Government wants to give a Statement and also would like to allow discussion on the issue. డిస్కషన్ అయిన తదుపరి, you can raise your demand.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు జెఎల్‌సి వేయాలి అంటూ తిరిగి గట్టిగా నినాదాలు చేయసాగారు)

ఒక్క నిమిషం వుండండి. I am talking here. When the Chair is talking, please don't interrupt. ఒక్క నిమిషం వుండండి. ఒక్క నిమిషం. Let me first talk.

(నినాదాల కొనసాగింపు)

Government has come forward to give a Statement specifically on the issue.

(నినాదాల కొనసాగింపు)

This is not the way that the House should continue. Kindly, enable the Chair to speak.

అది కాదండీ. Would you allow me to speak or not?

(నినాదాల కొనసాగింపు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, చాలా అతి ముఖ్యమైన అంశం మీద సీపీఎం పార్టీకి సంబంధించిన నాయకులు గాని, సీపీఐ పార్టీకి సంబంధించిన సాంబశివరావు గారు గాని ఇవాళ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పేరు మీద ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు సంబంధించిన అంశాలను తీసుకువచ్చారు. ఇది ఈ రాష్ట్రానికి సంబంధించినంత వరకు చాలా అతి ముఖ్యమైన అంశం. దయచేసి, ఇంత అతి ముఖ్యమైన అంశం మీద, కోట్లాది మంది దళితులకు, గిరిజనులకు సంబంధించిన అంశంపై సభలో మనకు మాట్లాడేందుకు అవకాశం వచ్చినప్పుడు, దయచేసి ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన నాయకులు కూడా సహకరిస్తారనే ఆశాభావంతో నేను వున్నాను.

(తెలుగుదేశం సభ్యులచే జెఎల్‌సి వేయాలంటూ నినాదాల కొనసాగింపు)

దయచేసి దళితులకు, గిరిజనులకు సంబంధించిన అంశం చర్చకు వచ్చినప్పుడు కొంచెం సేపు ఓపిక పట్టండి. ఈ అంశానికి సంబంధించి నేను కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. నిజంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారికి దళితులపైన, గిరిజనులపైన ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా దయచేసి ఒక్క 5, 10 నిమిషాలన్నా మౌనంగా వుంటారని నేను ఆశిస్తున్నాను. దయచేసి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క రెండు నిమిషాలు నాకు మాట్లాడటానికి అవకాశమివ్వండి. నేను మీ ద్వారా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి వినవలసిందిగా వారిని కోరుతున్నాను.

ఈ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లానుకు సంబంధించి గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు మాట్లాడారు. అట్లాగే కె.సాంబశివరావు గారు మాట్లాడారు. మేమూ స్వాగతిస్తున్నాం. మా ప్రభుత్వం, మా పార్టీ దళితుల కోసం, గిరిజనుల కోసం నిధులు ఖర్చుబెట్టడం కోసం చిత్తశుద్ధితో ముందుకు రావడానికి సిద్ధంగా వుందని చెబుతున్నాను. మేము స్వాగతిస్తున్నాం. మీకు వీళ్ల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా నేను ఇదే రంగారెడ్డి గారిని, సాంబశివరావు గారిని కోరుతున్నాను. మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా ఇప్పుడు సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చ జరుగుతోంది. ఈ డిమాండ్స్ మీద చర్చిద్దాం. వీళ్లకు రావాల్సిన నిధుల గురించి పెద్ద ఎత్తున ఆ చర్చలో తప్పనిసరిగా చర్చిద్దాం. దానికి తోడు ఇంకో అంశం కూడా చెప్పదల్చుకున్నాను. రంగారెడ్డి గారు మాట్లాడుతూ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే జెఎల్‌సీ వేయాలంటూ పెద్దపెట్టున నినాదాలు కొనసాగడంతో సభకు తీవ్ర అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I have already given you sufficient time and opportunity.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నాకు మైకివ్వాలి. జూలకంటి రంగారెడ్డి గారు దళితులకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ విప్ గారు కూడా దళితనాయకుడే అన్నారు. ఎస్.. నేను కాదనడం లేదు. నేను దళిత నాయకుడినే. కాకపోతే మీ ద్వారా సభకు ఒక్క విషయం చెప్పదల్చుకున్నాను. నేను డెఫినెట్‌గా దళిత వర్గానికి సంబంధించిన నాయకుడినే. కానీ, కేవలం దళితులకు మాత్రమే నాయకుడిని కాను. నేను దీన్ని చాలా తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సీపీఎం పార్టీకి చెందిన రంగారెడ్డి గారు మాట్లాడితే, సీపీఎంకు చెందిన రంగారెడ్డి గారు మాట్లాడాలి, మాట్లాడుతున్నారు అంటారు. అదే సాంబశివరావు గారు మాట్లాడితే సీపీఐ నాయకుడు సాంబశివరావు గారు మాట్లాడుతున్నారు అంటారు. కానీ, వారిని మాత్రం – వారు రెడ్డి నాయకుడు మాట్లాడుతున్నారు, లేకపోతే కమ్మ నాయకుడు మాట్లాడుతున్నారు అని అనరు. నేను మాట్లాడితే మాత్రం..

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే జెపిసి వేయాలంటూ నినాదాలు కొనసాగాయి)

MR. DEPUTY SPEAKER: Don't do that.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: వినండి అధ్యక్షా. ఇది కంపల్సరీగా చర్చించాల్సిన అంశం. వినాలి అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: Please try to improve the prestige of the House. Please don't take it into different directions.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: నేను కేవలం దళితులకు మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రంలో వున్నటువంటి ప్రజానీకానికి మేము నాయకులం. దాన్ని గుర్తించాలి. మీరు కేవలం మమ్మల్ని దళితులకు మాత్రమే నాయకుల్ని చేయాలనే మీ ఆలోచన, మీ చిత్తశుద్ధి, మీ అభివాదం, మీ ప్రేమ దళితులపై ఏ మాత్రం వున్నదనేది చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. దయచేసి, దీన్ని తప్పనిసరిగా రికార్డ్సులోకి పంపించాలి. దీన్ని అర్థం చేసుకోవాలి. దీన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం ఆద్యంతం తెలుగుదేశం పార్టీ సభ్యులచే జెపిసి వేయాలంటూ నినాదాలు కొనసాగాయి)

MR. DEPUTY SPEAKER: Please go back to your seats. Please call back your Members. సభను జరుపుకోవాలండీ. దయచేసి మీరు సహకరించండి. ప్రశ్నోత్తరాల సమయాన్ని ఉపయోగించుకోండి. ఇట్లా మీరు పోడియం దగ్గరకు వచ్చి స్లోగన్స్ చేయడమనేది, this is not appropriate thing to do.

(Interruptions continued)

Now, the House is adjourned for half an hour.

**(The House then adjourned at 9-30 AM for half-an-hour)**

ఉ.10.50

(The House re-assembled at 10.52 AM with the Hon'ble Deputy Speaker in the Chair)

....

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ తిరిగి ప్రారంభమైన వెంటనే టీడీపీకి చెందిన గౌరవ సభ్యులు వారి స్థానాలలో నిలబడి " వెయ్యాలి.. వెయ్యాలి.. జేఎల్సీని వెయ్యాలి " అంటూ నినాదాలు చేస్తూ, భూ సేకరణ కేటాయింపులు బదలాయింపుల పై సమగ్ర విచారణకు ప్రభుత్వం జేఎల్సీ వేయాలి అనే ప్లకార్డులను ప్రదర్శించారు)

(సీపీఐ(ఎం) పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి వారి స్థానంలో నిలబడి " ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లానును నోడల్ ఏజన్సీ ద్వారా అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి " అనే ప్లకార్డును ప్రదర్శించారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం – 1)

MR. DEPUTY SPEAKER: All the Questions except Postponed Questions are deemed to have been answered.

## ప్రభుత్వ బిల్లు

## 2011, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుపుస్తకాల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

DEPUTIZING THE MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING, MINISTER FOR CIVIL SUPPLIES & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2011."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2011."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(Interruptions due to sloganeering from the Hon'ble Members belonging to TDP seeking to constitute JLC)

MR. DEPUTY SPEAKER: We have to resolve the dead-lock someway or the other. Ashok Gajapathi Raju garu – why don't you take initiative to resolve the dead-lock. We must resolve dead-lock someway or the other.

(Continued sloganeering disrupting the House)

Please don't stall the House like this. Government has come forward to place a Statement and also have a Discussion.

(Interruptions)

I request all of you to please co-operate. చర్చించుకున్న తరువాత, మరొక్కసారి మీ డిమాండు ఏదైతే ఉందో మీరు ప్రభుత్వాన్ని కోరండి.

(అంతరాయం)

కనీసం చర్చ జరగనివ్వండి.. స్టేట్‌మెంట్ అయిన తరువాత మీకు చర్చ కోసం అనుమతిస్తాను, ఆ చర్చలో మీరందరు పాల్గొని, ప్రభుత్వాన్ని అడగాల్సింది అడగండి. మీ డిమాండ్లను మీరు రెయిజ్ చేయండి.

(Interruptions)

You must co-operate. All of you please co-operate. We are losing precious time like this every day. దయచేసి సహకరించండి. సభా సమయాన్ని మీరందరు ఉపయోగించుకోండి. ~~ఈరోజు~~ వెల్ఫేరు పైన జరిగే చర్చలో అనేక అంశాలను మీరు తీసుకురావచ్చు. పద్దుల పైన చర్చించినప్పుడు తప్పనిసరిగా మీరు మాట్లాడండి. తీసుకుందామండీ.. వెంటనే జీరో అవర్ టేకప్ చేద్దాం, పిటీషన్స్ కూడా తీసుకుందాం.

(Hon'ble Members belonging to TDP rushed to the Podium raising slogans to constitute JLC)

I request the Hon'ble Floor Leaders to come inside my Chambers for a Meeting.

The House is adjourned for Half-an-Hour.

(The House then adjourned at 10.56 AM)

మ. 12.20

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ ధ్యాహ్నం గం.12.20 ని.లకు ప్రారంభమైనది.
గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: I am to inform the House that in the Floor Leaders meeting, we have tried or best to resolve the deadlock. ప్రధాన ప్రతిపక్షం జె.ఎల్.సి. కొరకు వత్తిడి తీసుకువస్తోంది కాబట్టి మనం ఆ అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురాలేకపోతున్నాం. I once again appeal to all the Parties to please try to co-operate with the Chair and help in running the House.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు, సర్వ శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమా మహేశ్వర రావు, పై. శ్రీనివాస రావు, సీవేరి సోము, శ్రీమతి కె. లలితకుమారి తదితరులు ప్లకార్డులు చేతబూని "జె.ఎల్.సి.ని వేయాలి" అని అంటూ వారి స్థానాల్లో నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సభా సమయాన్ని మనం వృథా చేసుకోకుండా, దయచేసి చర్చల్లో మీరు కూడా పాల్గొని, తదుపరి మీరు లేవనెత్తాల్సినటువంటి అంశాలపైన డిమాండ్ చేసి అప్పుడు ప్రభుత్వం నుంచి స్పందన కోసం ఎదురు చూడండి. But, it will be very unfortunate to lose the valuable time of the House. విలువైన సమయాన్ని మనం ఈ విధంగా వృథా చేసుకోవడం సబబు కాదు. దయచేసి అందరు సభ్యుల ఇంట్రెస్ట్‌ను మీరు దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే అంశంగా మనం తేల్చుకోవాలి తప్ప, ఇట్లా ఒకే అంశం పైన సభా సమయాన్ని మనం స్తంభింపచేయడం కరెక్టు కాదు. Please try to co-operate in the interest of every one. Please try to co-operate. అందరు గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, అంద రు గౌరవ సభ్యులు లేవనెత్తిన వివిధ ప్రశ్నల గురించి మనం డిమాండ్స్ పైన చర్చించుకోవాల్సిన అవకాశాన్ని కోల్పోతున్నాం. Yes, Minister for Legislative Affairs…………..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు) (మైక్ లేకుండా) : స్పీకర్ సార్, ఈ రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారు సార్. కాబట్టే జె.ఎల్.సి. కొరకు మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

(జె.ఎల్.సి. వేయాలంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

శ్రీ డి. శ్రీధర్ బాబు: సార్, ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఒకే అంశంపై ఇలా పట్టుబట్టడం సరి కాదు. ప్రభుత్వం వాళ్లు లేవనెత్తిన అంశంపై పది అడుగులు ముందుకు వెళ్లి, స్టేట్‌మెంట్ చేస్తామని, దాని తదుపరి డిస్కషన్ డిబేట్‌కు మీరు అనుమతిస్తే, తప్పని సరిగా, We are ready అని చెప్పిన తరువాత కూడా, కేవలం హౌస్ స్టాల్ చేద్దామనే ఉద్దేశంతో, ఈ రోజు డిస్కషన్ డిబేట్ ద్వారా, వాళ్లు లేవనెత్తిన అంశాల విషయంలో ఏ

మాత్రం సత్య దూరంగా ఉన్న అనేక వాస్తవాలను వారు తెర మీదకు తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. వాటిని ప్రభుత్వం తిప్పికొడుతుందనే ఒక భయాందోళనతో ప్రతిపక్ష సభ్యులు ఉన్నారు. కానీ, ఈ రోజు కూడా మేము చెబుతున్నది. ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న స్టాండ్ పైన, పాలసీ నిర్ణయాల పైన, ప్రభుత్వం ఈనాడు ఇండస్ట్రియల్ పాలసీ, ఇండస్ట్రియల్ ఎన్విరాన్‌మెంట్‌ను క్రియేట్ చేసింది. ఆ కోవలో మల్టినేషన్ కంపెనీలను రాష్ట్రానికి ఇన్‌వైట్ చేసి, ఒక మంచి వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఈ రోజు ఇండస్ట్రియల్ ఎన్విరాన్‌మెంట్‌ను కలుషితం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు పారిశ్రామిక వేత్తలను తీవ్ర భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో కంపెనీలను స్థాపించేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను, వచ్చే పెట్టుబడులు రాకుండా ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు, సర్వ శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమా మహేశ్వర రావు, పై. శ్రీనివాస రావు, సివేరి సోమ,శ్రీమతి కె. లలితకుమారి తదితరులు ప్లకార్డులు చేతబూని "జె.ఎల్.సి.ని వేయాలి" అని అంటూ నినాదాలు చేస్తూ పోడియం దగ్గరకు వచ్చి సభకు అంతరాయం కల్గించసాగారు).

(అదే సమయంలో సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి కూడా "దళిత, గిరిజన ఆవాసాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి పక్కా పథకాన్ని రూపొందించాలి - సి.పి.ఎం. శాసన సభా పక్షం" అని వ్రాసి ఉన్న ప్లకార్డును చేతబూని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించ సాగారు).

శ్రీ డి. శ్రీధర్ బాబు: దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి సహకరించమని మేము వారిని కోరుతున్నాం. మాకు కూడా ప్రధాన అంశాలు ఉన్నాయి. డిబేట్‌ను డిస్‌కషన్‌కు అలా చేయడానికి వీలు కల్పించమని మీ ద్వారా వారిని కోరుతున్నాం. ఈ హౌస్ ఉన్నది డిబేట్ డిస్‌కషన్ చేయడానికే అన్న విషయం అందరికీ తెలిసిందే. మనం హౌస్‌కు వచ్చేది కూడా అందుకే. ప్రతిపక్షం లేవనెత్తే ప్రతి అంశానికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఏదైనా పాజిటివ్ ఉంటే కూడా, దాన్ని తప్పకుండా ప్రభుత్వం స్వీకరిస్తుంది. ఏదైనా సరే రాజకీయంగా వాళ్లు ముడిపెట్టకుండా, చెప్పే ప్రతి విషయం, అంశంలో కూడా తప్పకుండా ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచన చేస్తుంది. ఒక పాజిటివ్ దృక్పథంతో, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా మొన్న చెప్పడం జరిగింది. ఏమిటంటే, మొత్తం జనరల్ పాలసీ మీద రెవ్యూ చేస్తున్నామని, ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తప్పకుండా రెవ్యూ చేయడం జరుగుతుందని చెప్పినప్పటికీ, ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష పార్టీ సభ్యులకు చెబుతున్నదేమిటంటే, ఈ రోజున వారు బ్రాహ్మణీ ఇన్ఫ్రాటెక్ మీద, వారు చెప్పిన అంశాల మీద స్పందించడానికి మంత్రి గారు కూడా స్టేట్‌మెంట్‌తో రెడీగా ఉన్నారు. దాని పైన చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. చర్చకు వాళ్లు ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లే దు. కానీ, ప్రభుత్వం ఎన్ని సార్లు చెప్పినప్పటికీ, వాళ్లు అదే వైఖరితో హౌస్‌ను స్టాల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా సరే, మరొకసారి ఆలోచన చేసి, ఈ హౌస్ పరంగా మనం సభా సమయాన్ని వృథా చేయకుండా, డిబేట్ ద్వారా ప్రజా సమస్యలను డిస్‌కస్ చేయడానికి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా మీ ద్వారా ప్రతి పక్ష పార్టీ సభ్యులను కోరుతున్నాను. మా సభ్యులు కూడా నిజంగా చాలా మంది ఆందోళనలతో ఉన్నారు. ఒకసారి మా పార్టీ సభ్యుల యొక్క ఇబ్బందులను కూడా అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించవలసిందిగా మరొకసారి మీ ద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కూడా పదే, పదే మీరు లేవనెత్తిన అంశాల పైన, ప్రభుత్వ స్పందన గురించి కూడా వాళ్లు చెప్పారు. దయచేసి నేను చెప్పేది వినండి. మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. శాసన సభలో దానిపై చర్చించుకోవడానికి మనకు మంచి అవకాశం. కాబట్టి వారు స్టేట్‌మెంట్ ఇచ్చాక, మీరంతా దానిపై మాట్లాడండి. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన, already the Government has come forward and said what they will do.

దయచేసి సహకరించండి. దయచేసి మీరు మీ స్థానాల వద్దకు వెళ్లండి. Please go back to your seats.

(మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులు, శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గౌరవ ఉప సభాపతిని కోరారు).

MR. DEPUTY SPEAKER: Please tell your esteemed colleagues to co-operate. దయచేసి మీరైనా వాళ్లను కోరండి. సభ జరిగేటట్టు ప్రయత్నం అందరం కలిసి చేద్దాం. ఇట్లా డెడ్‌లాక్ తీసుకువస్తే, దాని వల్ల ఎవరికీ ఉపయోగం లేదు.

(మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలంటూ సభ్యులు, శ్రీ జూలకంటి రంగా రెడ్డి పోడియం వద్ద నిల్చొని అన్నారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎవరికి ఇవ్వాలి మైక్‌ను. మీరు ఇక్కడ ఉండి మైక్ ఇవ్వండి అంటే ఎట్లా రంగా రెడ్డి గారు. మీరే చెప్పండి. మీకు ఉదయం అవకాశం ఇచ్చాను. మాట్లాడారు. ప్రభుత్వం నుండి స్పందన వచ్చింది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు పోడియం వద్ద నిల్చొని " జె.ఎల్.సి.ని వేయాలి " అని అంటూ నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించ సాగారు).

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి) (మైక్ లేకుండా ): సార్, ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. మేము చెప్పాల్సిన విషయాలను కూడా చెప్పాలి కదా! దయచేసి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

MR. DEPUTY SPEAKER: This has become a habit. Every time if you come to the Podium what is this? Please call back your Members. దయచేసి మీ స్థానాలకు మీరు వెళ్లండి. మీ స్థానాలకు వెళ్లి దయచేసి కూర్చొండి. రంగా రెడ్డి గారు మీరు ఉదయం మాట్లాడారు. I think the Government has already responded. Leave it at that. Please go back to your seats. Please sit down.

(ప్రతి పక్ష పార్టీ సభ్యులు పోడియంను వదలి వారి స్థానాల్లో ఆశీనులైనారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముద్దు కృష్ణమ నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగు దేశంతో సహా అన్ని పక్షాలు కూడా గవర్నమెంట్‌లో ఉన్న వాళ్లు తప్ప, మిగతా అందరం కూడా కలిసి అడుగుతున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించడం లేదు. ఏమిటంటే, దాదాపు లక్షా ఇరవై వేల ఎకరాల భూమిని, ప్రజలకు సంబంధించిన ఆస్తిని,

ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తిని అదే విధంగా రైతులకు సంబంధించిన భూమిని, ఎస్సీ, ఎస్టీలకు డి.కె.టి. ఇచ్చిన ల్యాండ్స్‌ను, వాళ్లకే చెందాల్సినటువంటి ఆస్తిని అంతా కూడా కోటీశ్వరులకు సెజ్‌ల పేరుతో, ఓడరేవుల పేరుతో, రియల్ ఎస్టేట్ పేరుతో గానీ, విమానాశ్రయాల పేరుతో గానీ కేటాయించారు. దీని మీద పుంఖాను పుంఖాలుగా న్యూస్ పేపర్లల్లో వార్తలు వస్తున్నాయి. ఇదే క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న శ్రీ పి. శంకర్రావు గారు పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ మీద కోర్టుకు కూడా వెళ్లారు. అదే క్యాబినెట్‌లో ఉన్న మరో మంత్రి గారైన శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి గారు కూడా అదే అంశంపై మాట్లాడారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో మెంబర్లుగా ఉన్న వాళ్లు మాట్లాడుతున్నారు.

MR. DEPUTY SPEAKER: You tell your point of view. Why are you attributing on someone else? That is not proper. Muddu Krishnama Naidu garu, I have already told you. మీ పాయింట్ ఆఫ్ వ్యూను మీరు చెప్పండి. మీ వ్యూస్‌ను చెప్పండి.

సార్, మేము స్పెసిఫిక్‌గా గత ఐదు రోజులుగా జె.ఎల్.సి.ని వేయమని ప్రభుత్వానికి చెబుతున్నాం. పార్లమెంట్‌లో కూడా 2 జి స్పెక్ట్రమ్‌పై ప్రతిపక్షాలన్నీ కూడా చర్చకు పట్టుబట్టి, 22 రోజులు సభను స్థంబింపజేసినప్పుడు కూడా, గవర్నమెంట్ జె.ఎల్.సి.ని వేసేందుకు అంగీకరించిన తరువాతనే సభ సజావుగా జరిగింది. ఇక్కడ దాదాపు మూడు, నాలుగు లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రజల ఆస్తి ఈ రోజున కొంత మంది చేతుల్లోకి వెళ్లిపోతోంది. మన రాష్ట్రంలో పెట్టినన్ని సెజ్‌లు దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో కూడా పెట్టలేదు. మంత్రి గారు చెప్పారు, ఏమిటంటే, ఇంటర్నేషనల్‌గా మేము రాష్ట్రానికి ఇండస్ట్రీస్‌ను తెద్దామనుకుంటే, వీరు అడ్డు తగులుతున్నారని చెప్పారు. కానీ, మేము ఎక్కడ కూడా అడ్డు తగలట్లేదు. ఇండస్ట్రీస్‌ను స్థాపించే వారికి, పెట్టుబడులను పెట్టేవాళ్లకు భూములను ఇచ్చే విషయంలో ప్రతిపక్షం ఎప్పుడు కూడా ప్రభుత్వానికి అడ్డు చెప్పలేదు. ఆ పేరుతో అక్రమాలకు పాల్పడిన విషయంపైనా మా స్పందన. ల్యాండ్స్ అలాట్‌మెంట్‌లో ఏమి జరిగిందనే విషయం మీకంతా తెలుసు.

MR. DEPUTY SPEAKER: Please reiterate your demand.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అక్రమంగా భూములను సెజ్‌ల పేరుతో కేటాయించి, ఏ విధంగా ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టారో అందరికీ తెలిసింది. ఏ విధంగా డబ్బులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారికి గానీ, లేదా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర రెడ్డి గారికి గానీ, ట్రాన్స్‌ఫర్ అయ్యాయో......

MR. DEPUTY SPEAKER: Please reiterate your demand. దాని వరకే మీరు పరిమితమవ్వండి. మీ డిమాండ్ వరకే పరిమితమవ్వండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: దయచేసి వినండి. అక్రమ భూ కేటాయింపులపై జె.ఎల్.సి.ని వేయమని మేము చెబుతున్నాం. మీరు కూడా మమ్మల్ని పిలిచి పదే, పదే కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేశారు. మేము ఒకటే చెబుతున్నాం. మేము సెజ్‌లకు వ్యతిరేకం కాదు. చర్చలకు వ్యతిరేకం కాదు. మీరు దేని మీదైనా చర్చించుకోండి. మేమేమి భయపడే వాళ్లం కాదు. హౌస్ కమిటీ వేయడమనేదే మాకు చాలా ఇంపార్టెంట్. ఫైల్స్ అన్నింటినీ చూడాలి.

మ.12.30

మంత్రి గారు మాట్లాడారు. ఏదో చేద్దామని అంటున్నారు. దీనికి మేము అడ్డుతగులుతున్నామని అన్నారు. మేము అడ్డుపడదలచుకోలేదు. పెట్టుకునేవారికి ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. ఆ పేరుతో ల్యాండ్ అలాట్‌మెంట్‌లో ఏ విధంగా డబ్బులు కొల్లగొట్టారో జగన్‌మోహన్‌రెడ్డి గారు, అప్పటి ముఖ్యమంత్రికి డబ్బు ఏ విధంగా ట్రాన్స్‌ఫర్ అయిందో అదంతా చెబుతున్నాము. దీని మీద 'జెఎల్‌సి'ని వేయమంటున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీ డిమాండ్ వరకే పరిమితం అవ్వండి...

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: జెఎల్‌సిని వేయమనండి. పదే పదే మమ్మలను మీరు కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేసారు. మమ్మలను పిలిపించారు. మేము చర్చలకు వ్యతిరేకం కాదు. భయపడము. దేని మీదయినా చర్చించండి. సభా సంఘం కావాలి. అక్కడ జరిగిన అన్యాయాలను చూడాలి. రెవ్యూ అంటున్నారు. రెవ్యూ ఎప్పుడయినా చేయవచ్చు. పరిపాలనా పరమైన అధికారం వారికి ఉంది. ఇదే శాసన సభలో మూడు రోజులు పిపిఏ మీద వ్యతిరేకిస్తే, రోశయ్యగారు అప్పుడు మాట్లాడుతూ, మేము రెవ్యూ చేస్తామన్నారు. ఏమి చేశారు, మళ్లీ వారికే ఇచ్చారు. రెవ్యూ అంటారు, తరువాత మేము నిర్ణయం తీసుకొన్నాము, ప్రకటించామని అంటారు. మాకు రెవ్యూ మీద నమ్మకం లేదు. ప్రజల ఆస్తి. దానిని కాపాడవలసిన అవసరం ఉంది. కాబట్టి జెఎల్‌సిని వేయమనండి. మా డిమాండ్ జెఎల్‌సి. చర్చకు మేము ముందుకు వస్తాము కానీ దీని మీద కమిట్ కావాలని అంటున్నాము.

( అంతరాయం )

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, నాలుగు రోజుల నుండి ప్రధాన ప్రతిపక్షం ముఖ్యంగా ఈ అంశం మీద పట్టుబట్టి జెఎల్‌సి.,కానీ, హౌజ్ కమిటిని కానీ వేయమని అడుగుతున్నారు. ప్రభుత్వం అందుకు జంకడం లేదు. స్టేట్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చాము. నేను స్టేట్‌మెంట్‌తో సిద్ధంగా ఉన్నాను. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చ చేయమనండి. ఆ చర్చ తరువాత ఆలోచిస్తాము. చర్చ లేకుండా జెఎల్‌సి లేదు. హౌజ్ కమిటి లేదు. రాష్ట్ర ప్రజలకు తెలియాలా, లేదా? ముఖ్యమంత్రి గారు నిన్ననే ఆ భూమికి సంబంధించి సమీక్షించారు. అన్ని పత్రికలలో కూడా వచ్చింది. ఇది పారదర్శకత ఉన్న ప్రభుత్వం. మేము భయపడడం లే దు. ఎవరినీ వెనకేసుకోవడం లేదు. చర్చ కావలసినదే. నేను స్టేట్‌మెంట్‌తో సిద్ధంగా ఉన్నాను. వారు చర్చ ఎందుకు వద్దని అంటున్నారో, వారు చర్చకు భయపడుతున్నారు. జంకుతున్నారు. వారికి ఎందుకు భయం? ఎస్ఇజడ్‌ల గురించి చెబుతున్నారు. లక్షల ఎకరాలకి సంబంధించింది, దాని మీద మాట్లాడమంటే అది సాధ్యమవుతుందా? వారు పరిపాలనలో ఉన్నప్పుడు సాధ్యపడిందా? లక్ష ఎకరాల సెజ్ గురించి మాట్లాడమంటే సాధ్యమవుతుందా? వారికి ఎవరి మీదయినా అనుమానం ఉంటే, ప్రయారిటి ప్రకారంగా అడగమనండి. మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు కాకపోయినా రేపయినా సరే.

( ఈ సందర్భంలో గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకొని వెంటనే 'జెఎల్‌సిని వేయాలని' అంటూ నినాదాలు చేయసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు పదే పదే ఇలా రావద్దు. మీ మీ సీట్లలో కూర్చోండి. పదే పదే పోడియం వద్దకు వస్తే ఎలా? మీ డిమాండ్ గురించి మంత్రి గారు రెస్పాండ్ అవుతున్నారు. వినండి. ఇలా చేయడం దురదృష్టకరం.

డా. జె. గీతారెడ్డిః 17వ తేదీన ఏదో వార్త వచ్చిందని వారంతా పేపర్లు తెచ్చారు. 'ఒక మంత్రి, కంత్రీ'అని వచ్చిందని అంటూ, ఎవరీ మంత్రిఅని వారే తమ ముందుకు ఈ అంశాన్ని తీసుకువచ్చారు. ఇప్పుడు వారు ఎందుకు వినడం లేదు.

( అంతరాయం )

బ్రాహ్మణీ స్టీల్స్ గురించి అప్పుడు మాట్లాడారు. ఎస్ఇజడ్‌లకు సంబంధించి ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తామని అంటే వినిపించుకోవడం లేదు. చంద్రబాబునాయుడు గారు చాలా ఎస్ఇజడ్‌లు రావాలని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్రాసిన లేఖలు ఉన్నాయి. మాటి మాటికి అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పాయి గారికి లేఖలు వ్రాసారు. ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి, జస్వంత్‌సింగ్ గారికి, రాహుల్ బజాజ్ గారికి లేఖలు వ్రాసారు. అప్పుడు లేని అబ్జక్షన్ ఇప్పుడు వీరు చెబుతున్నారు. ఇప్పుడు ఎలా తప్పు పడుతున్నారు? వారు చేస్తే అభివృద్ధి, మేము చేస్తే అవినీతి ఎలా అవుతుంది అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరంతా కోఆపరేట్ చేయడం లేదు. విశ్వ ప్రయత్నం చేసినా, సభా సమయాన్ని కాపాడేందుకు అనేక సందర్భాల్లో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కూడా పెట్టినా, ఎవరూ వినడం లేదు. సభను జరుపుకుందాము. ఇలా అయితే ఏ మాత్రమూ ఉపయోగం లేదు. ఎలా సాధించగలము. ఇలా అయితే సభను జరుపుకోలేము. ప్రభుత్వానికి మీరు చెప్పుకోవాలి. చర్చతోనే సాధ్యమవుతుంది.

( అంతరాయం )

మీ బాధను మీరు వ్యక్తపరచవచ్చు.

డా. జె. గీతారెడ్డిః ఈ రాష్ట్రంలో చాలా పెట్టుబడులు వస్తున్నాయి. వీరు ఇలా చేస్తే ఎలా? ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తున్నారు. లక్షలాది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నారు. వారందరికి ఉద్యోగాలు రావాలి. అయితే ఈ ఎస్ఇజడ్‌ల మీద రాద్ధాంతం చేస్తే నిరుద్యోగ సమస్య ఎలా తీరుతుంది? విద్యార్థులకు దశ, దిశ చూపించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా చేయడం వద్దని చెప్పండి. నేను వారందరికి అప్పీల్ చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః మీ అప్పీల్ గురించి ప్రభుత్వం స్పందించింది. నేను వివిధ పక్షాల నేతలతో సంప్రదించాను. డెడ్‌లాక్ పోవడానికి మీరు సహకరించాలి. రెండు మెట్లు దిగి మీరు రావాలి. ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. అప్పుడు మీ డిమాండ్ మరొక్కసారి లేవనెత్తండి.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులు 'జెపిసి'ని వేయండని నినాదాలు చేయసాగారు )

The House is adjourned to meet again on Tuesday.

(The House then adjourned at 12.38 pm to meet again on Tuesday, the 22nd day of March, 2011)